సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 02, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై గోదాం పరిశీలన



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై ఆర్జాలబావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదాములో ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పేపర్‌ను పరిశీలించారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఇతర సంబంధించిన అధికారులతో కలిసి అర్జల భావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదా మును పరిశీలించారు. కాగా ఎన్నికల సంఘం వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన విషయం తెలిసిం దే. ఈనెల 28న ఈ ఎన్నికల పోలింగ్ జరగనుం డగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇందులో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కల ఓట్ల లెక్కింపు చేపటెందుకుగాను ఆర్జాల బావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదామును ప్రతిపాదించేందుకు ఆమె పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా గోదాంలో ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు, అందుబా టులో ఉన్న స్థలం, తదితరాలన్నింటిని జిల్లా ఎస్పీ అధికారులతో భేరీజు వేసుకున్న అనంతరం ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సోమవారం ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి 3న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరు ఇట్టి విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం సూర్యాపేట జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.






# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి**

**- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని సిఈఓ అన్నారు. వరంగల్-ఖమ్మం- నల్గొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నియోజకవర్గ పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించి హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్‌లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదన్నారు.

మిగతా 3లో

# కేంద్ర బడ్జెట్ రైతు, పేద వర్గాలకు వ్యతిరేక బడ్జెట్

**నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి**



కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు సామాన్య పేద వర్గాలకు వ్యతిరేకమైన బడ్జెట్ ఈ బడ్జెట్లో తెలంగాణ విభజన అంశాలు గాని తెలంగాణ సంబంధించిన ప్రాజెక్టు గానీ ఎలాంటి కేటాయింపులు లేవు కేవలం ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రం తప్ప తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్న గత కొన్ని రోజులుగా రైతులు పండించే పంటలకు మద్దతు ధరల కోసం దేశవ్యాప్తంగా రైతంగం పోరాటం చేస్తుంటే కనీసం ఎం ఎస్ పి (పంటలకు మద్దతు ధర) బడ్జెట్లో పేర్కొనలేదు బడ్జెట్లో నిరుద్యోగ సమస్య పరిష్కారాన్ని పేర్కొనలేదు సంక్షోభంలో కూరుకు పోతున్న వ్యవసాయ రంగాన్ని గ్రామీణ అభివృద్ధిని విస్మరించి వికాసిత్ భారత్ అని నినాదంతో మోసపూరిత బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ రూపొందించిందని అన్నారు.

# బడ్జెట్ అంకెల గారడీ

## కేంద్ర బడ్జెట్ పెట్టుబడిదారులకు, కార్పోరేట్ శక్తులకే రాయితీలు...!

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

**నల్గొండ జిల్లా బ్యూరో**

కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా ఉందని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులు అంకెల గారడీగా ఉందని విమర్శించారు. బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం లేదని పెట్టుబడిదారులకు, కార్పోరేట్ శక్తులకు రాయితీలు కల్పించేవిధంగా ఉందని పలు పార్టీల నాయకులు విమర్శిస్తున్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కోత విధిస్తూ సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. ఈ బడ్జెట్ పేద ప్రజలకు మేలు చేసే విధంగా లేదని వామపక్ష పార్టీలు, అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు బాహాటంగా విమర్శిస్తున్నారు.

# ప్రజలకు కష్టాలు... పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు

**నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ అంకెల గారడి - తుమ్మల వీరారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి**



కష్టించి పనిచేసే ప్రజలకు కష్టాలు, శ్రమను దోచుకునే కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు రాయితీలు సబ్సిడీలు, నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అంకెల గారడి, దీంతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజలకు ఎంత మాత్రం ప్రయోజనం జరగలేదన్నారు. పార్లమెంటులో పదేండ్ల కాలంలో సాధించిన పురోగతి గురించి చెప్పిందే గాని దాని ద్వారా ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం జరిగిందో చెప్పలేదన్నారు. ఈ బడ్జెట్ కి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

శ్రీ భక్త మార్కండేయ స్వామి

ప్రథమ వార్షికోత్సవమునకు రావాలని

# ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేసిన కమిటీ సభ్యులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కం డేయ స్వామి ప్రథమ వార్షికోత్సవమునకు రావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డినీ శనివారం దేవస్థానము కమిటీ సభ్యులు హైదరబాద్ లోని ఎంఎల్‌ఏ నివాసంలో కలిసి ప్రథమ వార్షికోత్సవమునకు రావాలని ఆహ్వాన పత్రి కను అందజేశారు. తప్పకుండా భక్త మార్కండేయ స్వామి ప్రథమ వార్షికోత్స వమునకు వస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దేవస్థానం నిర్మాణానికి తోడ్పడినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే శారు. ఆహ్వానం పత్రికను అందజేసిన వారిలో మన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, చేనేత సంఘం మండల అధ్యక్షుడు మీర్యాల మధుకర్, దేవస్థానం అధ్యక్షులు కొంగరి కృపానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మునుగోడు మాజీ సర్పంచ్ మీర్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చల్లమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల పరిధిలోని దామెరలో చల్లమల్ల కృష్ణారెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి 57వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. చల్లమల్ల కృష్ణారెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, వైద్య శిబిరం నిర్వహించారు. అనం తరం క్యాంపు కార్యాలయంలో చల్లమల్ల కృష్ణారెడ్డికి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేసిన నాయకులందరూ కలిసి కేక్ కట్ చేసి శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకు లు చల్లమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు అండదండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, చల్లమల్ల నరసింహారెడ్డి, గూడూరు వెంకటరెడ్డి, నరసింహ గౌడ్, పాలకూరి నాగరాజు, బిట్టు సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



ప్రజాయుద్ధనౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# బండి సంజయ్‌ని కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

## డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజా గాయకులు, ప్రజా యుద్ధనౌక గద్దర్‌ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని మంత్రి పదవి నుంచి బర్తరప్ చేయాలని, తక్షణమే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాతను నిండు పార్లమెంటులో అవమాన పరుస్తూ మాట్లాడటం సరికాదన్నారు. అది మరువక ముందే ఇప్పుడు మరో కేంద్రమంత్రి బండి సంజయ్ తెలంగాణ ప్రజా గాయకుడు, బలహీనవర్గాలను ఏకం చేసి ఎన్నో పోరాటాలు నిర్వహించి ప్రజా యుద్ధనౌకగా పేరు పొందిన గద్దర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు.గద్దర్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉండటమే కాకుండా భారత దేశంలో అట్టడుగు ప్రజల గుండెల్లో దాగి ఉన్న గొప్ప వ్యక్తి అని, మహనీయుడని కొనియాడారు. ఇలాంటి వైఖరినీ బిజెపి నాయకులు మానుకోకపోతే ఈ మతతత్వ, మతోన్మాద పార్టీ అయిన బీజేపీనీ భౌతికంగా ప్రజలకు దూరం చేసి బొంద పెట్టే పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఇప్పటికైనా గద్దర్ మీద అసభ్యకరంగా మాట్లాడిన బండి సంజయ్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, నాయకులు శివ, నరేష్, ప్రేమ్ సాగర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ౬౦౦ మంది రైతులకు లబ్ధి చేకూరే పైప్ లైనుకు గ్రీన్ సిగ్నల్

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## అధికారులతో మాట్లాడి రైతుల సమస్యకు వెంటనే పరిష్కారం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లక్కారం సంబంధించిన 600 రైతులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వారి నివాసంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామ రెవెన్యూ పరిధిలో 600 మంది రైతులకు చెందిన సుమారు 3000 ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసే దిశగా కృషి చేస్తానని లక్కారం గ్రామ ప్రజలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. లక్కారం గ్రామ రైతులకు పిల్లాయపల్లి కాలువ నుండి పైపులైను ఏర్పాటు చేసి లక్కారం గ్రామ శివారులోని లొద్దికుంటను నింపుతామని హామీ ఇచ్చారని అన్నారు. వెంటనే నీటిపారుదల అధికారులతో మాట్లాడి వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారని అన్నారు. పిలాయిపల్లి కాలువ నుండి పైప్‌లైన్ ద్వారా నీటి లిఫ్టు చేసి లొద్దికుంటను నింపడం వల్ల మూడు గ్రామాల రైతుల బీడు భూములు సాగు చేసుకునే వెసులుబాటుతో పాటు ఈ కుంట నిలవడం వల్ల కట్టు కాలువ ద్వారా లక్కారం చెరువులోకి కూడా నీటిని మళ్ళించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ పనులను వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు చెప్పారని అన్నారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన కృతజ్ఞతలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు, పాశం రఘుపతి, పాశం కృష్ణ, నర్సిరెడ్డి, శ్రీనివాస్ యాదయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం చల్లూరు గ్రామంలో శనివారం భక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో అలంకరణ చేసి భజనలు చేస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, పద్మశాలి కుల పెద్దలు సామల రాజయ్య, పెంట లక్ష్మినర్సయ్య,మాజీ సర్పంచులు గణపురం మార్కండేయ, మహేశ్వరం మల్లేశం, గణపురం రాములు, సత్యనారాయణ, శ్రీకాంత్, సిద్దులు, సుధాకర్, ఆంజనేయులు, లాలయ్య, శ్రీహరి, శ్రీను,సామల. సిద్దులు, మహేందర్, ఈశ్వరయ్య, సుధాకర్, చంద్రమౌళి, రామనాదం, భావనందం, నాగభూషణం, బాబు, భాస్కర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన సదస్సు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని అన్న మెమోరియల్ హైస్కూల్లో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీస్ యంత్రాంగం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్కోటెక్ సిఐ రాంప్రసాద్, చౌటుప్పల్ రూరల్ సీఐ మన్మధరావు, క్రైమ్ ఎస్ఐ యాదగిరిలు హాజరై మాట్లాడుతూ తెలంగాణ యాంటీ నార్కోటెక్ బ్యూరో ఆదేశాల మేరకు అన్న మెమోరియల్ పాఠశాలలో ఇక్కడ ప్రతి విద్యార్థికి డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నమన్నారు. ఎవరు కూడా డ్రగ్స్ తీసుకోవద్దని బయట వ్యక్తులు ఎవరు ఏమిచ్చిన గంజా, చాక్లెట్స్ మాధక ద్రవ్యాలు ఏమిచ్చినా తీసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ మాదకద్రవ్యాలు తీసుకుంటే జరిగే పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీడియో ద్వారా విద్యార్థులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రమాణ స్వీకార నిర్వాహణ కమిటీలో

# సోషల్ మీడియా సభ్యులుగా పెద్దగౌని మౌనిక రమేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : జనవరి 4వ తేదీన జరిగే తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కమిటీ ప్రమాణ స్వీకారానికి విచ్చేస్తున్న అతిథిలా దృశ్య నిర్వహణ కమిటీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు, శాసనసభ్యులు, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ భాను చిబ్, జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్చార్జి కృష్ణ అల్లావారుల విచ్చేస్తున్న అతిధుల నిర్వహణ కమిటీలో భాగంగా సోషల్ మీడియా సభ్యులుగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్‌ను నియమించారు.

# బిసి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయండి

### బీసీ సంఘం జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, పసుల అశోక్ యాదవ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : నేడు వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే బిసి రాజకీయ యుద్ధభేరి (హలో బిసి- చలో వరంగల్) సభను విజయవంతం చేయాలని బిసి సంఘం జిల్లా నాయకులు దరి పెల్లి వీరన్న, పసుల అశోక్ యాదవ్ లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ సోదరులందరూ సభకు భారీ ఎత్తున తరలివచ్చి బీసీల ఐక్యతను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు అనంతల శ్రీను, వేల్పుల ఉదయ్, వేల్పుల రఘు, యామగాని వెంకన్న, రాచకొండ యల్లయ్య, చలిగంటి శ్రీశైలం, పొడేటి ప్రదీప్, సీత నరేష్, గుండెబోయిన మధు, చలిగంటి మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేవర పెట్టకు ఘన స్వాగతం పలికిన మండల యాదవులు





నూతనకల్, మేజర్‌న్యూస్ : దురాజ్‌పల్లి గ్రామంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే పెద్దగట్టు (గొల్ల గట్టు) జాతరను పురస్కరించుకొని కేసారం గ్రామం నుండి దేవర పెట్టెను సాంప్రదాయ బద్దంగా తీసుకురావడం పూర్వకాలం నుంచి వస్తున్న ఆనవాయితీ కాగా పెద్దగట్టు జాతర ముగిసిన అనంతరం దేవరపెట్టెను బైకాని పూజారులు యాదవులకు సంబంధించిన పండుగలను చేసుకుంటూ చివరగా చీకటాయపాలెం గ్రామానికి చేరుకొని దేవర పెట్టెను అక్కడ ఉంచడం జరుగుతుందని,మరల పెద్దగట్టు జాతర నిర్వహించే సమయానికి తిరిగి కేసారం గ్రామానికి చేరుకోవడం, అక్కడ నుండి పెద్దగట్టు జాతరకు చేరుకోవడం అనాది కాల నుండి ఆనవాయితీగా వస్తుందని బైకాని పూజారులు తెలిపారు.కాగా చీకటాయపాలెం నుండి కేసారం గ్రామం వెళుతున్న సందర్భంగా మండల కేంద్రానికి దేవరపెట్టే రావడంతో మండల యాదవులు దేవరపెట్టకు ఘనస్వాగతం పలికి భాజా భజంత్రీలు,కోలాటాల నడుమ ఊరేగింపుగా తీసుకొని వెళ్లి భక్తిశ్రద్ధలతో కేసారం పంపించారు.దేవర పెట్టకు మండల కేంద్రంలో భక్త ప్రజలు నీళ్లను ఆరబోసి, కొబ్బరికాయలను కొట్టి,ధూప దీపాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, భక్త ప్రజలు పాల్గొన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను, నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి, వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి ఖమ్మం -వరంగల్ -నల్గొండ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై ఇది వరకే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను వివిధ నోడల్ కమిటీల ఏర్పాటు, బ్యాలట్ బాక్సులు, పిఓ, ఏపీవో,సిబ్బందికి శిక్షణ, ఓటర్ జాబితా తదితర అన్ని అంశాలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్ సుదర్శన్ రెడ్డికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సోమవారం నుండి స్వీకరించనున్న నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అన్ని నోడల్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తదితర అంశాలపై ఆమె సూచనలు ఇచ్చారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ మిత్, జిల్లా అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

### నియోజకవర్గ స్థాయి

# కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఎల్.ఎన్.గార్డెన్స్‌లో ఈనెల 3న జరిగే తుంగతుర్తి నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్ రావు పిలుపునిచ్చారు. శనివారం మోత్కూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంతో పాటు, తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్, ఇటీవల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమించబడ్డ పైళ్ళ సోమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నియోజకవర్గ, మండల స్థాయిలో ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షులకు, కమిటీలోకి వచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులకు మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని 9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, ఐఎన్‌టియుసి, మైనార్టీ విభాగం, ఎస్సీ, ఎస్టీ, ఓబిసి విభాగాల నాయకులతో పాటు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలనే అంశాలపై చర్చించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య, గూడెపు పాండు, మండల కాంగ్రెస్ నాయకులు జినుకల కనకయ్య, రాచకొండ రమేష్ కారు పోతుల వెంకన్న, వల్లంభట్ల రవీందర్ రావు, బైరెడ్డి సందీప్ రెడ్డి, జంగా సురేష్, మారిశెట్టి మల్లేష్, ఆలకుంట శ్రీను, బుషిపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో చేనేత రంగానికి మొండి చేయి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చేనేత రంగానికి మొండి చేయి చూపిందని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మీనర్సయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య శనివారం ఒక ప్రకటనలో అన్నారు. 2025-26 జాతీయ బడ్జెట్‌లో చేనేత రంగానికి ఇచ్చిన కేటాయింపులు కేవలం రూ.200 కోట్లు మాత్రమేనని, పోయిన సంవత్సరం కూడా ఇంతే కేటాయించారని అన్నారు. సుమారు 45 లక్షల గ్రామీణ కుటుంబాలు ఆధారపడిన ఈ రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందన్నారు. గత పదేండ్లలో ఏ మాత్రం పెంచకుండా చేనేత కుటుంబాలకు అవసరమైన విధానాలు కూడా రూపొందించకుండా చేనేత కుటుంబాలను క్షోభ పెడుతున్నదని వాపోయారు. అర్హులైన చేనేత కార్మికులకు వర్క్ షెడ్లు నిర్మించి ఇవ్వాలని,10 శాతం ఉన్న మాల్ సబ్సిడీని 25 శాతం ఇవ్వాలని, చేనేతపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయాలని, అర్హులైన చేనేత కార్మికులకు ఆధునీకరణ మగ్గాలు ఇవ్వాలని అన్నారు. ఈ బడ్జెట్ ను సవరించి కేంద్ర బడ్జెట్ లో చేనేత రంగానికి 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిచో చేనేత కార్మికుల చే పెద్ద ఎత్తున ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

### 01 నుండి 19 వయస్సు కలిగిన వారికి తప్పనిసరిగా

# నులిపురుగుల మాత్రలు వేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు రావు




భువనగిరి, మేజర్‌న్యూస్ : 01 నుండి 19 వయస్సు గల ప్రతి ఒక్కరికి నూలి పురుగుల మాత్రలు వేసి నివారించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరములో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.మనోహర్ సమక్షంలో నులిపురుగుల నియంత్రణ కార్యక్రమము పై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమములో 01 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజల్ మాత్రలు అందజేయాలన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 01 నుంచి 19 ఏళ్లవారికి ఆల్బెండైజర్ మాత్రలు వేయాలని ఈ నెల 10.02.2025 నాడు తేదీన నిర్వహిస్తున్న జిల్లా నులిపురుగుల దినోత్సవంలో పిల్లలందరికీ ఆల్బెండజలు మాత్ర మింగించడానికి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో 1,50,704 మందికి పిల్లలకు ఈ మాత్రలు వేయాలని 01 నుంచి 02 సంవత్సరాల మధ్య చిన్నారులకు సగం మాత్ర పొడిచేసి పాలు లేదా నీటిలో కలిపి తాగించాలి, 02 సంవత్సరాల నుండి 03 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర పొడిచేసి త్రగించాలి. 03 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర మింగించాలన్నారు. పిల్లలలో రక్తహీనత పోషకాహార లోపము నివారించడానికి ఇది దోహదపడుతుందన్నారు. ఈ నెల 10.02.2025 నాడు తేదీన నిర్వహిస్తున్న జిల్లా నులిపురుగుల దినోత్సవంలో మిగిలిన పిల్లలకి తేది: 17.02.2025 నాడు మాపప్ రౌండ్ లో వేయడం జరుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలను కూడా రక్తహీనత, బలహీనతతో బాధపడుతూ అనారోగ్య పాలవుతున్నారని ఆయన అన్నారు. ఒక్కొక్కసారి గర్భిణీ స్త్రీల రక్తహీనత వల్ల తల్లి కడుపులో ఉన్న పిండం కు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. అందుకే గర్భిణీ స్త్రీలతో పాటు చిన్నపిల్లలలో ఆరోగ్య సూత్రాలు ఆరోగ్య సిబ్బంది పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య సూత్రాలు పాటించకుండా అనేకమంది అనారోగ్యంతో చనిపోతున్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటించి సరియైన సమయంలో మాత్రలు వేసుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ రామకృష్ణ, ప్రోగ్రాం అధికారి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా.శిల్పిని, డాక్టర్ యశోద, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సాయి శోభ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ చిన్న నాయక్, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజారావు, డాక్టర్ మాలతి, స్త్రీ వైద్యనీపునులు, డాక్టర్ కవిత, పిల్లల వైద్యనీపునులు, డాక్టర్ పాండు, మత్తు వైద్యనీపునులు, జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటి మెంబర్స్, జిల్లా విద్యాధికారి, జిల్లా వెల్ఫేర్ అధికారి, జిల్లా రూరల్ డెవలప్మెంట్ అధికారి, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు వరంగల్ బీసీ గర్జన సభను జయప్రదం చేయండి

### - చిన్నాబత్తిని బాలరాజు




భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో వరంగల్ లో 02-02-2025న జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ గర్జన మహాసభను జయ ప్రదం చేయాలని తొగట సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నాబత్తిని బాలరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజులలో తొగట సంఘమునకు ఈ భారీ బహిరంగ సభ ఒక మంచి అవకాశం కల్పిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో మనకంటూ ఒక స్థానం ఏర్పడుతుందని, అన్ని రాజకీయ పార్టీలు మనని గుర్తిస్తాయని, అప్పుడే ప్రభుత్వ ద్వారా మనకు రావాల్సిన హక్కులు విధులను సంపాదించుకోవచ్చు అని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామము నుండి తొగుట కులస్తులు విధిగా హాజరుకావాలని కోరారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం




భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఉదయం 10:30లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 6000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# బిల్డింగ్ పెయింటింగ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బిల్డింగ్ వర్కర్స్ పెయింటింగ్ యూనియన్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షునిగా వరాల సైదులు, గౌరవ అధ్యక్షులు పంగ వెంకన్న, ఉపాధ్యక్షులుగా మిరియాల మల్సూర్, ప్రధానకార్యదర్శి యడవల్లి గోపి, కోశాధికారిగా కుందేటి రాజశేఖర్, గౌరవ సలహాదారులుగా షేక్ రఫీ, నన్నెపంగ మధు, కార్యవర్గ సభ్యులుగా ఉపేంద్రచారి, పరంగి మైసయ్య, పప్పుల నాగరాజు, నల్ల గోపి, నందిపాటి శివ, కళ్యాణ్‌లను ఎన్నుకున్నారు.



# నిత్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేద మంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన.

### అట్టహాసంగా తెలంగాణ స్టేట్ లెవల్

# ఇంటర్ స్కూల్ టాలెంట్ హంట్ రిజిస్ట్రేషన్స్




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గ్రేట్ ఇండియన్ టీచర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ టాలెంట్ హంట్‌కి సంబంధించిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియను అట్టహాసంగా యాదగిరిగుట్ట మున్సిపల్‌లోని యాదగిరిపల్లి హైగ్రీవ స్వామి వారి సన్నిధిలో ప్రారంభించారు. ఈ తెలంగాణ స్టేట్ లెవెల్ టాలెంట్ హంట్ లో నర్సరీ నుండి పదవ తరగతికి చెందిన విద్యార్థులందరూ డాన్స్, సింగింగ్ డ్రాయింగ్, పెయింటింగ్, సైన్స్ టాలెంట్ టెస్ట్, ఫ్యాన్సీ డ్రెస్, స్టోరీ టెల్లింగ్ లాంటి 30 రకాల కేటగిరీలలో పోటీ పడవచ్చు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ఈ టాలెంట్ హంట్ యొక్క ముఖ్య ఉద్దేశం ఈ సందర్భంగా పాల్గొన్న అతిథులందరూ మాట్లాడుతూ తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు ఇలాంటి టాలెంట్ లాంటి ప్రోగ్రాములలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఇలాంటి ప్రోగ్రామ్లలో పాల్గొనడం వల్ల విద్యార్థుల యొక్క సృజనాత్మక శక్తి బయట కు వస్తుందని పేర్కొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఇందులో గెలుపొందిన విద్యార్థులకు లక్ష రూపాయల నుండి మొదలుకొని వివిధ కేటగిరీలలో మొత్తంగా ఐదు లక్షల వరకు ప్రైజ్ మనీ ఉంటుందని అదేవిధంగా విజేతలను రాష్ట్రస్థాయి మ్యాగ్జిన్లో ప్రచురిస్తామని పేర్కొన్నారు. ఈ టాలెంట్ హంట్ కి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్ www.greatindianteacher.com జరుగుతున్నా యని ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్ అప్లై చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి టెంపుల్ ప్రధాన అర్చకులు డాక్టర్ నల్లంతిగల్ లక్ష్మీనరసింహాచార్యులు, ఎస్‌విత్ ఇస్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శివతేజ, విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐ.రామ్ రెడ్డి, ధర్మ ప్రనీత్, భాగ్యలక్ష్మి మేడం పాల్గొన్నారు. వీరితో పాటు గ్రేట్ ఇండియన్ టీచర్ యజమాన్యం, టీమ్ మెంబర్స్ సాగర్, అనిల్, క్రాంతి, సాజిద్, మాధుర, ఫణీంద్ర, సుష్మ తదితరులు పాల్గొన్నారు.



# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి..

## ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : శాసన మండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసనమండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలులేదన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలన్నారు. ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసనమండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించవచ్చని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్



బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీఎస్‌టి, వీవిటి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు, టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్‌లో స్వీకరించడం జరుగుతుందని వివరించారు. దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో మొత్తం 2682 ఉపాధ్యాయ నియోజక వర్గ ఓటర్లు ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎన్నికలకు జంబో బాక్సులు, పెద్ద బాక్సులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి రాంబాబుతోపాటు ఎలక్షన్ సెల్ సూపరింటిండెంట్ శ్రీనివాసరాజు, ఎఓ సుదర్శన్ రెడ్డి, వేణు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### టిడిపి సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో

# కోదాడకు ప్రథమ స్థానం రావడం అభినందనీయం

### తెదేపా రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు

కోదాడ, మేజర్‌న్యూస్ : తెదేపా కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషితోనే సభ్యత్వ నమోదులో కోదాడ నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెదేపా రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. శనివారం నివాసంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. 5193 సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం కార్యకర్తల కృషితోనే సాధ్యమైందన్నారు. ఇదే స్ఫూర్తితో అధిష్టానం నిర్ణయం మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలి అన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్ములని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నాయకులంతా కష్టపడి పనిచేయాలన్నారు. ఈ



సమావేశంలో చిలుకూరు మండల పార్టీ నాయకులు దొడ్డ గురవయ్య, కొల్లు నరసయ్య, భయ్యా నారాయణ, పిట్టల శోభన్ బాబు, కొల్లు గురవయ్య, చాపల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఏటుకూరి సురేష్, కొల్లు సత్యనారాయణ, థామస్, రామ్మోహన్ రావు, హనుమంతరావు, శివ, బాబా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా జి.రామలింగం

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మున్సిపల్ నూతన కమిషనర్‌గా జి. రామలింగం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ రామాంజుల రెడ్డి బదిలీపై హైదరాబాదుకు వెళ్లారు. బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రామలింగం బదిలీపై భువనగిరికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు.

# నామాపురం గ్రామాన్ని ఎంపీటీసిగా ప్రతిపాదించాలని ఎమ్మెల్యేకు వినతి

### - బాలం లక్ష్మణ్ కురుమ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి విన్నవించిన గ్రామస్తులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజవర్గం ఘట్టుప్పల్ మండలంలోని నామపురం గ్రామాన్ని ఎంపిటిసిగా ప్రతిపాదించాలని కోరుతూ గ్రామానికి చెందిన మునుగోడు ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు బాలం లక్ష్మణ్ కురుమ శుక్రవారం రాత్రి మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నామపురం గ్రామం పరిధిలోని అర్జున్ తండా, రంగ తండా ఈ రెండు తండాలు కలుపుకొని నామాపురం గ్రామాన్ని ఎంపీటీసీగా ప్రతిపాదించాలని కోరారు. ఒకవేళ నామపురం గ్రామాన్ని ఎంపీటీసీగా ప్రకటించకపోతే దాని వలన ఎదురయ్యే సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించన ఎంఎల్ఏ నల్గొండ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి 2011 జనబా లెక్కల ప్రకారం లేదా ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం తీసుకున్నారా అడిగి తెలుసుకొని ప్రతిపాదిస్తానని తెలిపారని శనివారం బాలం లక్ష్మణ్ కురుమ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఎల్ఏను కలిసిన వారిలో కంచుకట్ల సంపత్, జగన్నాధం, కంచుకట్ల గణేష్, మారోజు భాస్కరాచారి తదితరులు ఉన్నారు.

# మోత్కూర్ మున్సిపల్ కమిషనర్‌గా సతీష్ కుమార్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపల్ కమిషనర్‌గా కె.సతీష్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించి పదోన్నతిలో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ కమిషనర్‌గా రావడం జరిగింది.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి



కోదాడ, మేజర్‌న్యూస్ : భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని శనివారం కోదాడ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గోలి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి సేవా సంఘం నాయకులు, కుల బంధువులతో కలిసి భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీల కులదైవమైన మార్కండేయ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. పద్మశాలీల ఐక్యత కోసం మార్కండేయ చేసిన కృషి అభినందనీయమని వారిని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి గోపాల్, నియోజకవర్గ అధ్యక్షులు కొంగర నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు నక్కా చంద్రం,పిండిప్రోలు శ్రీనివాస్, గిరి ప్రసాద్, గొర్రె రాజేష్, పతంగి నరేష్, ఎలగందుల నరసింహారావు, తాటి మురళి, వనం ప్రభాకర్, రత్నాకర్,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సైదులు, సురేష్, రాఘవయ్య, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను ఖండించిన ఎమ్మెల్యే

పదిమంది ఎమ్మెల్యేలు రహస్య సమావేశంలో పాల్గొన్నారు అనే అంశం సోషల్ మీడియాలో పలు మీడియా చానల్స్‌లలో ప్రచారం అవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పందించి మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకుల్లారా మీకు దమ్ము ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో పోరాటం చేయండి, కానీ మీ పింక్ మీడియా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం కాదు..మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతో ప్రజాపాలన నిర్వహిస్తూ అందరికి అందుబాటులో ఉంటున్నారు. మా ముఖ్యమంత్రి వెనుకబడిన ఆలేరు నియోజకవర్గానికి ఎక్కువ నిధులు ఇచ్చి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాడని ఓర్వలేక ఓ బీసీ బిడ్డ అని చూసి మీటింగ్ వెళ్లారని దుష్ప్రచారం చేయడం సరికాదు. శుక్రవారం రోజు ఆలేరు నియోజకవర్గానికి సంబంధించిన వారి ముస్లిం పెళ్లిలో పాల్గొనడం జరిగిందన్నారు. మీరు ఎన్ని ప్రచారాలు చేసిన ఏ రకంగా మీ పింక్ మీడియా ద్వారా బాధనం చేయాలని చూసిన తెలంగాణ రాష్ట్రంలో మీ నూకలు చెల్లవు. తప్పుడు ప్రచారం చేసిన వారి పై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. గత ఎలక్షన్స్‌లలో మిమ్మల్ని ప్రజలు ఓడించి ఇంటికి పంపించిన మీ బుద్ధి మారడం లేదని మరోసారి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే తెలంగాణ ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, కందాల శంకర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశ ప్రవేశపెట్టిన రూ.50,65,345 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులో మొండి చేయి చూపారని విమర్శించారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించలేదని విమర్శించారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కూసు సైదులు, గజవెల్లిశ్రీనివాస్ రెడ్డి, బత్తుల జనార్ధన్, పోలేపాక శ్రీను, పులుసు లింగయ్య, జటంగి సురేష్, బాలగాని సోమయ్య, మున్న మహేష్, జటంగి మహేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోమప్ప దేవాలయానికి నిధులు మంజూరు చేయాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః 500 సంవత్సరాల చరిత్ర ఉన్న మండలంలోని బూర్గులతండాలో మూసి నదీ తీరాన కాకతీయుల కాలంలో భృగు మహర్షిచే నిర్మితమై భృగుమాలిక సోమేశ్వర(సోమప్ప) దేవాలయానికి నిధులు మంజూరు సామాజిక కార్యకర్త, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సోమప్ప దేవాలయంలో పూజలు నిర్వహించినంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఈ దేవాలయానికి ఎన్నో సంవత్సరాలుగా వివక్షతకు గురవుతోందని, ఒకప్పుడు శివరాత్రి సందర్భంగా నెలల తరబడి జాతర జరిగి లక్షలాది భక్తులతో విలసిల్లిన ఈ దేవాలయం నేడు దేవాదాయశాఖ, ప్రభుత్వ నిర్లక్ష్యంతో క నీసం సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందిపడుతున్న ఎవరూ పట్టించుకోవ డం లేదని విమర్శించారు.నియోజకవర్గంలోని మేళ్లచెర్వు శివాలయానికి ప్రతిఏటా కోట్లా రూపాయలు అభివృద్ధి నిధులు మంజూరు చేస్తుంటే అంతే ఈ పురాతనమైన దేవాలయానికి ఎలాంటి అభివృద్ధి నిధులు మంజూరుకు నోచుకపోవడం బాధాకరమన్నారు.గతంలో రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించినప్పటికి పనులు జరగక ఆగిపోయిందని,ఫిబ్రవరి 26న జరిగే మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణంతో పాటు దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సోమప్ప దేవాలయ విశిష్ఠతను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు జింకల భాస్కర్,కాసాని నాగరాజు, పాల్వాయి గోపాలకృష్ణ,కోడి వెంకటేశ్వర్లు, నేరెళ్ల చంద్రయ్య, సీత్యా పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలో గల గోపాలపురం గ్రామంలో వేం చేసి యున్న ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు ఆంజనేయ స్వామివారికి మాన్యసూక్త మంత్రంతో అభిషేకం, సింధూరంలో అలంకరించి నాగవల్లి దళాలతో సహస్త్రనామార్చన పూజలు నిర్వహించి స్వామివారికి అరటిపండ్లను, పులహోర ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్ధప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్చకులు ముడుంబై అన్వేష్‌కుమారచార్యులు,ఈవో టివి చలపతి, గురు నాథం, హనుమంతరావు, కామిశెట్టి సీతారావమ్మ, జగన్నాధం, నాగరాజు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తులు చేసుకునే గడువును పెంచాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః దివ్యాంగులు, గురుకులా లకు దరఖాస్తు చేసుకునే చివరితేదీ గడువును వారంరోజులు పొడిగించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అవకాశం ఇచ్చిన ఆర్థిక పునరావాస పథకానికి, గురుకులాలకు విద్యార్ధులు దరఖాస్తులు చేసుకునే చివరి తేదీ ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం కావడం వలన రెండు రోజుల ముందు నుంచే మీసేవ కేంద్రాలు,సిఎస్సీ సెంటర్స్,తహసీల్దార్ కార్యాలయాల వద్ద దివ్యాంగులు, విద్యార్ధులు, రైతులుపెద్ద ఎత్తున ఉండటం,వెబ్‌సెట్ సమస్య రావడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావునా చివరి తేదీ గడువును పొడగించాలని డిమాండ్ చేశారు. గడువును పొడిగించకపోతే దివ్యాంగులు, విద్యార్ధులు వారి తల్లిదండ్రులతో ధర్నాకు దిగాల్సి వస్తుందన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : అడ్డగూడూర్ మండలంలోని రేపాక(డి) గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టి అద్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడి క్రీడోత్సవాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలే ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు వారి నైపుణ్యానికి దొహదపడుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువకులు ఉత్సాహంతో క్రీడలల్లో పాల్గొనాలని యువకులను కోరారు.ఈకార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు లింగయ్య యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు పరుషరములు,మోత్కూర్ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సిరెడ్డి,మాజీ వైస్ ఎంపిపి పురుషోత్తంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నిరంజన్‌రెడ్డి,మేడె చెంద్రయ్య,చిరంజీవి,శ్రీకాంత్,యాదగిరి,మహేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః ఆర్యవైశ్యుల కులదేవత శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ పెనుగొండ క్షేత్రంలోని శ్రీవాసవి మాతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పించడం అభినందనీయమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం వాసవిమాత అత్మార్పణ చేసుకున్న రోజును అధికారికంగా నిర్వహించి ఆర్యవైశ్యులను గౌరవించాలన్నారు. త్వరలో జరగబోవు మున్సిపల్ గ్రామ పంచాయితీ, జిల్లా పరిషత్తులో ఆర్యవైశ్యులకు ఎక్కువ స్థానాల కేటాయించాలని కోరారు.

## నేటి నుండి ఏనుభాముల గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని ఏనుభాముల గ్రామంలో నేటి నుండి సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుకు ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలు అఖిలపక్షాల ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. బెల్ట్‌షాపులు పూర్తిగా బంద్ చేయాలని ఒకవేళ ఎవరైనా మద్యం విక్రయిస్తే 50వేల రూపాయలు జరిమానా విధించి ఆ సొమ్మును గ్రామ పంచాయితీకి అప్పగించి గ్రామాభివృద్ధి పనులకు ఖర్చు చేయాలని తీర్మానం చేశారు. జనవరి 9న గ్రామంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మద్యనిషేధం అమలుపై తీర్మానించినట్లు ఉద్యమ నాయకుడు తగుళ్ళ జనార్ధన్ తెలిపారు. బెల్ట్ షాపుల వారి కోరిక మేరకు ఈనెల 31 వరకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. ఫిబ్రవరి 1 నుండి గ్రామంలో బెల్ట్ షాపులు బంద్ చేయడమే కాక గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మద్యనిషేధంకు మండల జెఏసీ సంఘీభావం ఇవ్వడంపట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్, కలకోట్ల సీతారాములు, పసునూరి అంజి, కోడిమల్ల నాగరాజు, సైదులు, పారేల్లి నవీన్, నరేష్, రాజు, కృష్ణ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఆరుగురు హెడ్‌కానిస్టేబుల్‌లకు ఏఎస్సైగా ప్రమోషన్

### ప్రమోషన్ ఆర్డర్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న ఆరుగురు హెడ్‌కానిస్టేబుల్‌లకు ఏఎస్సైలుగా ప్రమోషన్ పొందిన వారికి శనివారం జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తన కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రమోషన్‌తోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని బాధ్యతలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. క్రమశిక్షణతో ఉంటూ పోలీసు శాఖకు మంచి పేరుతేవాలని ఆకాంక్షించారు. అనుభవాన్ని కొత్తగా వచ్చిన సిబ్బందికి నేర్పాలను తెలిపారు. మేళ్ళచెర్వు పీఎస్‌కు చెందిన పి శ్రీనివాసులు, మద్దిరాల పిఎస్ పి మల్లయ్య, కోదాడ రూరల్ పిఎస్ జె శ్రీనివాస్, కోదాట ట్రాఫిక్ పిఎస్ ఖయ్యూమ్, సూర్యాపేట స్పెషల్ బ్రాంచ్ నరేందర్ రెడ్డి, సూర్యాపేట సీసీఎస్ సిహెచ్ వెంకన్న లు ప్రమోషన్ పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, పోలీసు సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్రగౌడ్,సెక్షన్ సూపరింటిండెంట్ శ్రీకాంత్ ఉన్నారు.



# భవన నిర్మాణ కార్మికులు సభలను విజయవంతం చేయండి

### పల్లా దేవేందర్ రెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ ఏఐటియుసి కార్యాలయం గుండె రవి అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్‌లైన్‌లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించ డంలో లేబర్ డిపార్ట్‌మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్‌లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆన్‌లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిథ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్‌ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఏప్రిల్‌లో శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభ జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి నెలలో మండల జిల్లా మహాసభలు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎస్.రెడ్డి భవనిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండె రవి కార్యదర్శి రేవెల్లి యాదయ్య కోశాధికారి. జి.నరసింహ నాయకులు యాదయ్య జి.నరేందర్, స్వామి, లింగయ్య, వెంకన్న, భాష అంజయ్య పాండు లింగయ్య ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మందడి సైదిరెడ్డిని విమర్శలు చేస్తే ఊరుకోం

### బొమ్మరబోయిన నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బిఆర్ఎస్‌వి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో పలువురు విద్యార్థి నాయకులు మాట్లాడారు. గత కొద్ది రోజులుగా ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పై మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి పై చేసిన వ్యక్తిగత విమర్శలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. వారు వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని, లేకుంటే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలోనె అతి చిన్న వయసులో మున్సిపల్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన సైదిరెడ్డి స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సహకారంతో నల్లగొండలో నందనవనంగా తీర్చిదిద్దారని 1350 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు సాధించారని అన్నారు. ఈ విషయం నల్లగొండ ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిపై మాట్లాడకుండా వ్యక్తిగత విషయాలు మాట్లాడుతున్నారని ఇలాంటి మాటలు మానుకోకుంటే మీ బండారం మొత్తం ప్రజల ముందు బయట పెడతామని, తీవ్రంగా హెచ్చరించారు. మొన్నటిదాకా సైదిరెడ్డి వెంట కార్లో తిరిగి మున్సిపాలిటీలో అనేక.. కాంట్రాక్టు పనులు చేసి, నమ్మించి పార్టీకి ద్రోహం చేసి, ఇవాళ సైదిరెడ్డి గురించి అతను మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఇవాళ ఆ వ్యక్తిని చేరదీస్తున్న కాంగ్రెస్ నాయకులకు తిరిగి అతను అదే విధంగా నమ్మకద్రోహం చేయడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఈయనతో పాటు కొంతమంది, మోసగాళ్ళు, దొంగలు, గంజాయి బ్యాచ్ సైదిరెడ్డిని విమర్శించే కనీస స్థాయి లేదని ఈ బ్యాచ్ పోలీస్ స్టేషన్‌లలో సెటిల్మెంట్‌లు చేసి, దందాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు, వీళ్లను తమ నాయకుల పైకి ఉసిగొలుపుతున్నారని ఇలాంటి వారికి తగిన గుణపాఠం చెప్తామని వీరు చేస్తున్న అక్రమాలపై, దందాలపై.. ఆందోళన చేస్తామని.. వీరు మున్సిపాలిటీలో నాణ్యతలేని పనులు చేసి బిల్లులు దండుకున్నారని వాటన్నిటిపై విజిలెన్స్ అధికారులతో, ఏసీబీ అధికారులతో విచారణ జరిపించాలని, తాము ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. ఈ ప్రెస్‌మీట్‌లో బిఆర్ఎస్‌వి రాష్ట్ర విభాగం నాయకులు కట్ట శీను, బొమ్మరబోయిన నాగార్జున, పట్టణ బిఆర్ఎస్‌వి అధ్యక్షులు అంబటి ప్రణీత్ కార్యదర్శి కందుల సంపత్ కుమార్ బిఆర్ఎస్‌వి నిజాం కాలేజీ మాజీ అధ్యక్షులు జాన్ ప్రేమ్ యువజన నాయకులు అనిల్ నాయక్, పురుషోత్తం యాదవ్, కత్తుల జయ చందన్ మైనార్టీ నాయకులు ఉబేద్, రాజన్ యాదవ్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మందడి నర్సింహా రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



చండూర్, మేజర్‌న్యూస్ : చండూరు మాజీ వైస్ ఎంపీపీ అమరుడు కామ్రేడ్ మందడి నరసింహారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం అన్నారు. శనివారం మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో జరిగిన మందడి నరసింహారెడ్డి రెండవ వర్ధంతి కార్యక్రమానికి నెల్లి కంటి సత్యం ముఖ్యఅతిథిగా హాజరై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్‌తో కలిసి నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ మందడి నరసింహారెడ్డి సిపిఐ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. నరసింహారెడ్డి నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాటాల నిర్వహించిన నాయకుడని అన్నారు. మందడి మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని అన్నారు. మందడి నరసింహారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల పార్టీ కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్, మాజీ జెడ్పిటిసి మాధగోని విజయలక్ష్మి, మండల పార్టీ సహాయ కార్యదర్శులు బొడ్డు వెంకటేశ్వర్లు, పల్లె యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, సిహెచ్ ఊశయ్య, దోటి వెంకన్న, బండ మీది వెంకన్న,గంటా రమేష్, జెల్లా శ్రీను, ఇరిగి సంజీవ, మండల నాయకులు శివర్ల లింగస్వామి, పాలకూరి సత్తయ్య, బోయపల్లి బిక్షమయ్య, పల్లె నరసింహ, మందడి వెంకట్ రెడ్డి, ఎం.డి.కరీం, పల్లె శంకరయ్య, వెంకన్న, శ్రీను, జగన్ పాల్గొన్నారు.

### టిడబ్ల్యూజేఎఫ్ సంఘ తుంగతుర్తి నియోజకవర్గ

# అడ్‌హాక్ నూతన కమిటీ ఎన్నిక

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో శనివారం టిడబ్ల్యూజెఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఆధ్వర్యంలో నూతన అడ్ హక్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా జ్యోతి విలేఖరి వంగాల వెంకన్న, కో కన్వీనర్‌గా సూర్య విలేఖరి పల్లా సత్యనారాయణ, తెలంగాణ వార్త అబ్బగాని వేణు, తెలంగాణ పత్రిక షేక్ జానీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ నా యొక్క ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపినారు. సంఘం యొక్క అభివృద్ధి కొరకు నా యొక్క సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. తదనంతరం తహసిల్దార్ దయానందం, సిఐడి శ్రీను నాయక్, ఎస్ఐ క్రాంతి కుమార్‌లతో జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా వాయిస్ ఓరుగంటి సుభాష్, టైమ్స్ ఆఫ్ వార్త పోతురాజు వెంకన్న, మహానది గుండ గాని జమున, బిగ్ టీవీ వెలుగు సైదులు, టి 9 న్యూస్ పెండెం శశి, జనం న్యూస్ ఎనగందుల అశోక్, తెలంగాణ వార్త అబ్బ గాని వేణు, గ్రేట్ తెలంగాణ దీటి యాకయ్య, ప్రభ న్యూస్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

### సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం



కోదాడ, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంటులోప్రవేశపెట్టిన 2025 -26 సంవత్సర బడ్జెట్లో కార్పొరేట్ పెద్దలకు రాయితీలు కల్పించి పేద ప్రజలపై పన్నుల భారం మోపినట్లు ఉందని,ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు. కేంద్ర బడ్జెట్ వ్యతిరేకంగా కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్లో మోడీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశ పెడుతూ దేశమంటే మట్టి కాదు దేశమంటే మనసులో అని చెప్పి మనుషుల మధ్య అంతరాలు పెంచే బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు పన్ను రాయితీలు కల్పించి పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని న్నారు. వ్యవసాయ రంగానికి కంటిచూపు చర్యంగా బడ్జెట్లో కేటాయించాలని విమర్శించారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ అంకెలు పెంచుతున్నప్పటికీ కేటాయింపుల్లో పేద ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, దేవరం వెంకటరెడ్డి, అడ్వకేట్ వి. రంగారావు, ఏనుగుల వీరాంజనేయులు, దాసరి శ్రీను, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమన్నారాయణ కాలనీలో దొంగల హల్ చల్

### రెండు రోజుల వ్యవధిలో రెండు ఇళ్లలో దొంగతనాలు

### తాళాలు వేసి ఉన్న ఇల్లే టార్గెట్

కోదాడ, మేజర్‌న్యూస్ కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో దొంగల హల్ చల్ చేస్తున్నారు. రెండు రోజులు వ్యవధి లోనే రెండు ఇళ్లలో దొంగతనాలు జరిగాయి. గురువారం సాయంత్రం శ్రీమన్నా కాలనీలోని నివాసం ఉంటున్న ఆకు పాముల గ్రామానికి చెందిన హైమావతి నివాసంలో సాయంత్రం వేళలోనే దొంగతనం జరిగి ఐదు తులాల బంగారం,పదిహేను నగదు దోచుకెళ్లిన సంఘటన మరవకముందే, అదే శ్రీమన్నారాయణ కాలనీలో శుక్రవారం రాత్రి రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి ఎంఎల్ఎన్ నరసింహారావు ఆరోగ్య రిచా గత కొద్ది రోజులుగా హైదరాబాద్ ఆసుపత్రిలో ఇంటికి తాళం వేసి ఉండటంతో ఇది గమనించిన దొంగలు శుక్రవారం రాత్రి తలుపులు మూడు ముక్కలుగా పగలగొట్టి ఇంట్లో జొరబడి ఇంట్లో దాచిన 12 తులాల బంగారం, అరకేజీ వెండిని దొంగలించికెళ్లారు. ఈ విషయం చుట్టుపక్కల వారు చూసి వారికి సమాచారం ఇవ్వడంతో వారి బంధువులు వచ్చి చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రెండు రోజులు వ్యవధిలోనే రెండు ఇళ్లలో వరుసగా దొంగతనాలు జరగడంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. దొంగలు ఇళ్ళకు తాళం వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. పోలీసులు దొంగతనాలు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలి





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్ అన్నారు. పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు క్విక్ రివిజన్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలో మంచి స్నేహితులను ఏర్పరచుకొని చదువు విషయంలో పోటీ తత్వాన్ని పెంచుకోవాలన్నారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండి మంచి పుస్తకాలను చదవడం అలవాటుగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పరిశుభ్రంగా ఉండి క్రమశిక్షణ పాటించాలన్నారు. మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు గొప్ప స్థాయికి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. కొన్ని సంవత్స రాలుగా విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావుని సిఐ అభినందించారు. సిఐ నవీన్ కుమార్‌ని, ఎస్‌ఐ మునగాల కృష్ణ రెడ్డిని, డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్‌ని ఫౌండేషన్ తరపున సన్మానించారు. ఇటీవల కేశవరావు జాదవ్ జన్మదిన సందర్భంగా పురస్కారాన్ని అందుకున్న సీనియర్ పాత్రికేయులు మహేశ్వరం సతీష్‌ని ఫౌండేషన్ తరపున పాండురంగారావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం



## గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోడి శ్రీనివాసులు



చండూర్, మేజర్‌న్యూస్ : రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 22 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పద్నాలుగవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేదలు చాలామంది మా ఫౌండేషన్ వద్దకు వచ్చి మాకు కూడా నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరుతున్నారని, వారి కోరిక మేరకు వచ్చేనెల నుండి పదిమంది నిరుపేదలను పెంచి మొత్తం 32 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందిస్తామని తెలిపారు. దీనికోసం చండూరు మున్సిపాలిటీలో ఉన్న 50 సంవత్సరాలు పైబడి, కుమారులు, కూతుళ్లు లేకుండా ఉన్నటువంటి నిరుపేదలు గాంధీజీ విద్యాసంస్థల వద్దకు వచ్చి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని నామాపురం ఎంపీటీసీ పరిధిలో ఉన్న మేటిచందాపురం, కొట్టాల గ్రామపంచాయతీలను శివన్నగూడ ఎంపీటీసీ పరిధిలో చేర్చాలని శనివారం నామాపురం మాజీ ఎంపీటీసీ ఉరిపక్క నగేష్ ఆధ్వర్యంలో నాయకులు ఎంపీడీవో మునయ్యకు వినతి పత్రం అందజేశారు. కాగా నామాపురం గ్రామం గట్టుప్పల మండలంలో విలీనం అయిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, ఏరుకొండ లింగస్వామి ఏరుకొండ



అబ్బయ్య, బిక్షం లపంగి లపంగి సాయి, లపంగి శివ తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో మాకొద్దు... ఆ వంట మనుషులు

- వాళ్లు వంట చేస్తే మేము స్కూల్ వెళ్ళం
- రాగి జావల్లో బెల్లం బదులు ఉప్పు
- ఉడకని గుడ్లతో విద్యార్థులు అవస్థలు
- మధ్యాహ్న భోజనం వంట మనుషులను మార్చాలని విద్యార్థులు ఆగ్రహం
- వంట మనుషులను మార్చాలని ఇటీవలి ఎమ్మెల్యేకి ఫిర్యాదు





మునుగోడు, మేజర్‌న్యూస్ : అభం శుభం ఎరుగని విద్యార్థినీ విద్యార్థులు వాళ్ళు, చదువులమ్మ తల్లి ఒడిలో విద్యను అభ్యసిస్తున్నారు. ఆ పాఠశాల అంటే అందరికీ అభిమానం, పక్క గ్రామాల నుండి వచ్చి ఉన్నత చదువులు చదువుకుంటున్నారు. అలాంటి చదువులమ్మ తల్లి ఒడిలో విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించక వంట మనుషులు కక్కుర్తి పడి ఆ విద్యార్థులకు చాలిచాలని వంటలు పెడుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్నాళ్ళుగా మధ్యాహ్నం భోజనం చేస్తున్న వంట మనుషులు నాణ్యమైన భోజనం పెడుతలేరని ఇటీవల పాఠశాల ఆవరణలో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వంట మనుషులను మార్చాలని విన్నవించుకున్నారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తక్షణమే వంట మనుషులను మార్చాలని ఆదేశాల జారీ చేశారు. ఎమ్మెల్యే అదేశానుసారం ప్రధానోపాధ్యాయులు తాత్కాలికంగా మహిళా సంఘాల సభ్యులను కొత్త వారిని నియమించి శనివారం పాఠశాలలో వంట చేస్తుండగా పాత వంట మనుషులు స్కూల్‌కి రావడంతో చదువుకుంటున్న విద్యార్థులు ఒక్కసారిగా వారిని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ముకుమ్మడిగా పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు విలేకరులతో మాట్లాడుతూ బియ్యం సరిగ్గా కడుగకుండా అలాగే వండుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఒక్కోసారి కచ్చ పెచ్చుగా మరోసారి మెత్తగా వండుతున్నారని ఆరోపించారు. వారికి ఇష్టం వచ్చినట్లు కూరలు విద్యార్థుల సంఖ్యకు సరిపడా వండటం లేదని కన్నీరుమున్నీరయ్యారు. వంట సరిగా లేదని నిలదీస్తే మొకం మీదనే అన్నం వేస్తున్నారన్నారు. రాగి జావాలో బెల్లానికి బదులు ఉప్పు వాడుతున్నారని దానిలో వెయ్యవల్సిన బెల్లం మాయం చేస్తున్నారని నిర్భయంగా తెలిపారు. చారులో కనీసం పోపు కూడా పెట్టకుండా అలాగే పోస్తున్నారని వాపోయారు. మెనూ ప్రకారం ఇచ్చే గుడ్లను సరిగ్గా ఉడికించకుండా అలాగే పెడుతున్నారు అన్నారు. పరీక్షల సమయం కావడంతో ఉదయం సరిగ్గా తినకుండా పాఠశాలకు వస్తున్నామని నాణ్యతలేని మధ్యాహ్న భోజనం చేయలేక పస్తులు ఉంటున్నామని విద్యార్థులు విలపించారు. తాత్కాలికంగా వేరే వాళ్ళు చేస్తున్న వంటలు బాగున్నాయని వారిని కొనసాగించాలని జిల్లా కలెక్టర్, మండల విద్యాధికారి వేడుకుంటున్నామని తెలిపారు. ఒకవేళ పాతవారినే కొనసాగిస్తే మేమంతా మూకుమ్మడిగా పాఠశాలను రాకుండా వేరే పాఠశాలలో చేరుతామని హెచ్చరించారు. ఇదే అంశంపై రాజకీయంగా తమ ఉనికిని కోల్పోతున్నామనే భయంతోనే కొందరు మాజీ ప్రజా ప్రతినిధులు పాత ఏజెన్సీ వారికి వత్తాసు పలుకుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వారి మద్దతుతోనే పాఠశాలలో పాత ఏజెన్సీ గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. పాఠశాల వ్యవహారాలలో రాజకీయ జోక్యం సరికాదని ఇప్పటికైనా పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఇకనైనా జిల్లా, మండల అధికారులు చొరవ తీసుకొని పాత వంట మనుషులను మార్చి కొత్త వంట మనుషులను నియమించి మా ఆకలి కేకల సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.